పరామర్శ

రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడలో కొమిరిశెట్టి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గురువారం పరామర్శించారు. మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా తల్లి కొమిరిశెట్టి అరవిందబాయి బుధవారం రాత్రి మృతి చెందారు. కొన్నాళ్ళుగా ఆమె అనారోగ్యంతో బాధపడుతోంది.ఆమె మృతి పట్ల ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుమారులు సాయిబాబా, రాజు, కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం


పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్ తదితరులు

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలోని శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయస్వామి వారి 5వ వార్షికోత్సవంను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌లు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నాయినేని చంద్రకాంత్, ప్రసాద్, నాని, నాగేశ్వరరావు, కృష్ణంరాజు, కుమార్, పాల్గొన్నారు.

'హైటెక్' స్టేషన్.. 'అమృత్' హంగులు!



- రూ.24 కోట్ల అంచనాతో పనులు
- పూర్తైన ఎంట్రీ ర్యాంపులు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం
- హైటెక్ సిటీ రైల్వేస్టేషన్‌లో ఆధునిక సౌకర్యాల కల్పన

కేపీహెచ్‌బీకాలనీ: అమృత్ స్టేషన్ పథకంతో హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి. ప్రధానంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల రాకపోకలకు కేంద్ర బిందువుగా ఉంది. గత ఏడాది ఈ స్టేషన్‌ను అమృత్ స్టేషన్ పథకం కింద ఎంపిక చేసి అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఈ స్టేషన్ నుంచి నిత్యం వేలాది మంది ప్రయాణికులు తమ గమ్య స్థానాలకు చేరుకుంటారు. ఎక్కువ శాతం నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో స్థిరపడి హైటెక్ సిటీలోని సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో కొలువులు చేసే వారే అధికం. హైటెక్ సిటీ రహదారిలో నిత్యం ట్రాఫిక్ సమస్యతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు వ్యక్తిగత వాహనాల కంటే పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌కు ఎక్కువగా ప్రాధాన్యతనిస్తుంటారు. ఈ క్రమంలో ఆయా ప్రాంతాల్లోని ప్రజా రవాణా వ్యవస్థలో మెట్రో, ఎంఎంటీఎస్ రైళ్లు కీలకంగా నిలుస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో పాటు దూర ప్రాంతాలకు వెళ్లే ఇక్కడి ప్రయాణికులు ఎక్కువగా సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ, లింగంపల్లి రైల్వే స్టేషన్లకు చేరుకుని, అక్కడి నుంచి దూర ప్రాంత రైళ్ల సర్వీసులను ఉపయోగించుకుంటుంటారు. అలాగే బోరబండ, ఫతేనగర్, నేచర్ క్యూర్ వంటి ప్రాంతాలకు చెందిన కార్మికులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. ప్రతిరోజూ ఈ స్టేషన్ నుంచి వివిధ ప్రాంతాలకు 3,000 నుంచి 5,000 మంది వరకు రాకపోకలు సాగిస్తుంటారు. అప్ అండ్ డౌన్‌లో మొత్తం 62 రైళ్లు ఈ స్టేషన్ మీదుగా వెళ్తుంటాయి. ఈ నేపథ్యంలో హైటెక్ సిటీ రైల్వేస్టేషన్‌ను అమృత్ స్టేషన్ పథకంలో భాగంగా అభివృద్ధి చేస్తున్నారు. కళ్లు జిగేల్‌మనిపించే రీతిలో ఈ స్టేషన్‌ను తీర్చిదిద్దుతున్నారు. ముఖ్యంగా హైటెక్‌సిటీ వైపు సుందర నిర్మాణాలతో ప్రయాణికుల మదిని దోచేవిధంగా అభివృద్ధి చేస్తున్నారు. అలాగే ప్రవేశద్వారాలను అందంగా ముస్తాబు చేసే పనులు జరుగుతున్నాయి.

72 శాతం పనులు పూర్తి

హైటెక్ సిటీ రైల్వేస్టేషన్‌లో అమృత్ స్టేషన్ పథకం కింద రూ.24 కోట్ల అంచనా వ్యయంతో పనులు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 72 శాతం అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. అందులో ఎంట్రీ ర్యాంపులు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం పూర్తైంది. అలాగే స్టేషన్ భవనం, 12 మీటర్ల ఫుట్‌ఓవర్ బ్రిడ్జి, సర్క్యులేటింగ్ ఏరియా, అప్రోచ్ రోడ్డు, లిఫ్ట్ అండ్ ఎస్కలేటర్, ప్లాట్‌ఫారాలపై కవర్ వంటి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాది కల్లా పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేలా పనుల్లో వేగం పెంచారు. అలాగే రైలు ప్రయాణికులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందించేందుకు స్థానిక కళలు, సంస్కృతికి ప్రాధాన్యతనివ్వనున్నారు. ప్రణాళికాబద్ధంగా పార్కింగ్ ప్రదేశాలు, ప్రకాశవంతమైన లైటింగ్‌తో పాటు స్టేషన్లకు సాఫీగా వెళ్లేలా చూడడం అమృత్ స్టేషన్ల అభివృద్ధిలో భాగం. స్టేషన్ ముఖద్వారాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. సరైన సూచిక బోర్డులు, పాదచారులు నడిచేందుకు ప్రత్యేక దారి వేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచన మేరకు ఒక స్టేషన్–ఒక ఉత్పత్తి' అంశాన్ని పరిగణనలోనికి తీసుకుని స్టాళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. నాణ్యత గల సమాచార ప్రకటనా వ్యవస్థ, ఎల్ఈడీ స్టేషన్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. పనులన్నీ పూర్తయితే హైటెక్ సిటీ రైల్వేస్టేషన్ సుందర స్టేషన్లలో ఒకటిగా నిలిచిపోనుంది.


హైటెక్ సిటీ రోడ్డు వైపు నూతనంగా ఏర్పాటవుతున్న రైల్వేస్టేషన్ ముఖద్వారం

కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో... టమాట 15, పచ్చిమిర్చి 45, బెండ 50, కాకర 50, దొండ 50, దోస 40, ఆలు 30, చామ 50, కీర 30, బీర 60, వంకాయ 30, గోకర 60, బీన్స్ 60, బీట్‌రూట్ 40, క్యాప్సికమ్ 50, క్యాబేజీ 20, క్యారెట్ 30, చిక్కుడు 60, ఉల్లి 35(కేజీ), ములక్కాయలు (2) 10 , క్యాలీఫ్లవర్ (1) 20, సొరకాయ (కేజీ) 20, అల్లం 70, వెల్లుల్లి 200.

మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.... బుధవారం నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో 9 మందిని పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన వాహన దారులను గురువారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా ఒక్కొక్కరికి రూ. వెయ్యి చొప్పున జరిమాన విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

ఈ నెల 10న భవిష్యనిధి అదాలత్

మూసాపేట: కూకట్‌పల్లిలోని ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) కార్యాలయం ఆధ్వర్యంలో భవిష్యనిధి అదాలత్ నిర్వహించనున్నట్లు పీఎఫ్ కమిషనర్ వివి డొంగ్లికర్ తెలిపారు. ఈ నెల 10వ తేదీ కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లోని బస్ టెర్మినల్‌లోని రెండవ అంతస్తులోని ప్రావిడెంట్‌ఫండ్ కార్యాలయంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఖాతాదారులు తమ సమస్యలు పరిష్కరించుకోవడమే కాక సలహాలు, సూచనలు స్వీకరిస్తామని అన్నారు. కూకట్‌పల్లి, జీడిమెట్ల, సనత్‌నగర్, బీహెచ్‌ఈఎల్ ప్రాంతాల ఖాతాదారులు పాల్గొనాలని కోరారు.

అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం


కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్‌యంటి శాతవాహననగర్ కాలనీ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్‌లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్‌లతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. కార్యక్రమంలో హెచ్‌యంటి శాతవాహన నగర్‌కాలనీ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు చీఫ్ ప్యాటర్న్ రామకోటేశ్వరరావు, మెంబర్లు బాబురావు, యాదిరెడ్డి రాజు, హన్మంత రాజు, నాయకులు ప్రసాద్, పోతుల రాజేందర్, దేవేందర్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత


ఎల్‌ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.పటాన్‌చెరు డివిజన్‌కి చెందిన వికాస్ వైద్య చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్‌ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.ఈ మేరకు మంజూరైన 80 వేల రూపాయల విలువైన ఎల్‌ఓసిని వికాస్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందచేశారు.

19 నుంచి నిథమ్‌లో ఇంటర్ కాలేజ్ కల్చరల్, స్పోర్ట్స్ ఫెస్ట్-2025

రాయదుర్గం: నిథమ్‌లో ఈనెల 19 నుంచి 21 వరకు ఇంటర్ కాలేజ్ కల్చరల్ ,స్పోర్ట్స్ ఫెస్ట్–2025 జరగనుంది. నగరంలోని డిగ్రీ, పర్యాటక, అతిథ్య కళాశాల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు. 19వ తేదీన నిథమ్‌లో ఫొటోగ్రఫీ, రీల్స్, మిల్లెట్స్ కుకింగ్, గ్రూప్ డ్యాన్స్ పోటీలను నిర్వహిస్తారు. 20వ తేదీన చెస్, వాలీబాల్, కబడ్డీ, త్రోబాల్, ఖోఖో, టగ్ ఆఫ్ వార్ వంటి పోటీలను నిర్వహిస్తారు. 21వ తేదీన టీషర్ట్ పెయింటింగ్, క్విజ్ పోటీలను నిర్వహిస్తారు. అనంతరం బహుమతుల ప్రదానం ఉంటుంది. అదేరోజు రాత్రి మ్యూజికల్ నైట్ కార్యక్రమంలో బ్యాండ్, డీజే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 040–23000472 /473/454, 040–23000471లో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

సీతారాముల కల్యాణం.. గోటి తలంబ్రాల్లో భాగస్వాములుకండి

ఆల్విన్‌కాలనీ: భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణార్థం పంపే గోటి తలంబ్రాల కార్యక్రమంలో భక్తులు భాగస్వాములవ్వాలని కూకట్‌పల్లి ధర్మజాగరణ సమితి పిలుపునిచ్చింది. గోటి తలంబ్రాల కార్యక్రమంలో భక్తులకు అవకాశం కల్పించారు. ఈ దైవ కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులు ఇంటి నుంచి ఒక ప్లేట్ తీసుకుని సుమిత్ర నగర్‌లోని శ్రీకనకదుర్గమ్మ ఆలయానికి 7వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకు రావాలన్నారు. వారికి వడ్ల గింజలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులందరూ వినియోగించుకోవాలని సమితి నిర్వాహకులు నామాల శ్రీనివాస్ నేత, భోములే శంకర్‌లు కోరారు.

స్థిరమైన అభివృద్ధిని సాధించాలి

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ డైరెక్టర్ ప్రొ.శ్రీనివాసమూర్తి


సదస్సు సావనీర్‌ను విడుదల చేస్తున్న వీసీ ప్రొ. సయ్యద్ ఐనుల్ హసన్, అతిథులు

రాయదుర్గం: స్థిరమైన అభివృద్ధిని సాధించాల్సిన అవసరం ఉందని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్ శ్రీనివాసమూర్తి అభిప్రాయపడ్డారు. గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలోని మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ విభాగం ఆధ్వర్యంలో 'వికసిత్ భారత్, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సందర్భంగా సమకాలీన వ్యాపార పద్ధతులు' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార రంగంలో కార్పొరేట్ పాత్రను ఆయన ఎత్తిచూపారు. సెంట్రల్ సివిల్ సర్వెంట్, ఎంఎస్ఎంఈ మాజీ డైరెక్టర్ డాక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖుద్దూస్ మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థ ఎంతో పటిష్టమైనదన్నారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా పటిష్టమైన చర్యలు చేపట్టడంతో ఆర్థిక వ్యవస్థ ఎదుగుతూనే రాబోయే రోజుల్లో ప్రపంచ స్థాయిలో తనదైన గుర్తింపు సాధించడం ఖాయమన్నారు.అనంతరం సదస్సు సావనీర్‌ను వీసీ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్ హసన్ విడుదల చేశారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇష్తియాక్, మనూ స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ బదియుద్దీన్ అహ్మద్, విభాగాధిపతి ప్రొఫెసర్ మహ్మద్ అబ్దుల్ అజీమ్, సదస్సు కన్వీనర్ డాక్టర్ సయ్యద్ ఖాజా సఫీయుద్దీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ నిస్సార్ హుస్సేన్, డాక్టర్ ఎం.డీ. రషీద్ ఫారూఖీ ప్రసంగించారు.

3.1 కిలోల గంజాయి స్వాధీనం

ఇద్దరు అరెస్ట్

చందానగర్ : శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 3.1 కిలోల గంజాయి, 7.5 గ్రాముల హెరాయిన్‌ను సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...గురువారం ఉదయం చందానగర్, శేరిలింగంపల్లిలో గంజాయి, హెరాయిన్ నిల్వ చేసినట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందడంతో రంగారెడ్డి డిప్యూటి కమిషనర్ దశరథ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణ ప్రియ, అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డిల ఆదేశాల మేరకు శంషాబాద్ డీటీఎఫ్ బృందం గంజాయి నిల్వ ఉంచిన ప్రాంతంపై దాడులు చేశారు. బిహార్‌కు చెందిన నరేష్ సహ్ని (33) గంజాయిని, పశ్చిమ బెంగాల్‌కు చెందిన సుబోల్ బిశ్వాస్ (33) హెరాయిన్ కలిగి ఉండడాన్ని గమనించి వెంటనే వారిద్దరిని అదుపులోకి తీసుకున్నారు. 3.1 కిలోల గంజాయి, 7.5 గ్రాముల హెరాయిన్, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడిలో సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి, ఫక్రుద్దీన్, మల్లేష్, గణేష్, నెహ్రూ, శేఖర్ పాల్గొన్నారు.


గంజాయితో పట్టుబడ్డ నిందితులతో శంషాబాద్ డీటీఎఫ్ ఎక్సైజ్ పోలీసులు

శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం!

మరో నాలుగు పోలీస్‌స్టేషన్ల ఏర్పాటుకు సన్నద్ధం

- ప్రభుత్వానికి ప్రతిపాదించిన పోలీసు ఉన్నతాధికారులు
- వచ్చే బడ్జెట్‌లో మంజూరుకు సన్నాహాలు
- జూన్ నాటికి ఏర్పాటుకు రంగం సిద్ధం?


నార్సింగి పోలీస్‌స్టేషన్

మణికొండ: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రోజురోజుకూ జనాభా పెరిగిపోతోంది. అందుకు అనుగుణంగా నేరాలు, కేసుల సంఖ్య కూడా పెరుగుతోంది. నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏకంగా సంవత్సరానికి దాదాపు 2 వేల కేసులు నమోదు అవుతున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అందులో ఎక్కువగా భార్యాభర్తల తగాదాలతో పాటు ఆర్థిక, సెలబ్రిటీలు, ఐటీ ఉద్యోగుల కేసులే ఎక్కువగా ఉంటున్నాయి. జనాభాకు అనుగుణంగా ఇప్పటికే నార్సింగి కేంద్రంగా ఏసీపీ డివిజన్‌ను ఏర్పాటు చేశారు. నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న జన్వాడ, మిర్జాగూడలను కొత్తగా వచ్చిన మోకిల స్టేషన్ పరిధిలోకి మార్చారు. ప్రస్తుత నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోకాపేటలో ఒకటి, పుప్పాలగూడ రెవెన్యూ పరిధిలోని కొంత భాగంతో ఐటీ జోన్ కేంద్రంగా కొత్త పోలీస్‌స్టేషన్‌ల ఏర్పాటుకు ఉన్నతాధికారులు ప్రతిపాదించినట్లు తెలిసింది.

- కోకాపేట నియోపోలీస్‌లో శరవేగంగా నిర్మాణాలు, ఐటీ సంస్థలు వస్తుండటంతో జనాభా పెరిగిపోతుంది. అనేక రాష్ట్రాల వారే కాకుండ ఇతర దేశాల వారు సైతం వచ్చి ఇక్కడ నివాసం ఏర్పాటు చేసుకుంటున్నారు. దాంతో కొత్తగా కోకాపేట పేరుతో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు సమాచారం.
- పుప్పాలగూడ రెవెన్యూ పరిధిలో ఔటర్ రింగ్ అవతలి ఐటీ జోన్‌ను ఆనుకుని ఉన్న ప్రాంతాన్ని ఓ పోలీస్ స్టేషన్‌గా ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. వీటితో పాటు ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న బండ్లగూడ పోలీస్‌స్టేషన్, అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సులేమాన్‌నగర్ కేంద్రంగా మరో పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపారు.
- దాంతో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కొత్తగా మరో నాలుగు పోలీస్‌స్టేషన్‌లు రాబోయే బడ్జెట్‌లో మంజూరు అయ్యే అవకాశం ఉందని ఓ పోలీసు ఉన్నతాధికారి తెలిపారు.
- ఇప్పటికే శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం కేంద్రంగా ఉన్న ఔట్‌పోస్టును పూర్తి స్థాయి పోలీస్‌స్టేషన్‌గా ప్రకటించడంతో బాటు ఇటీవల సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి త్వరలోనే మరిన్ని పోలీస్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తామని ప్రకటించిన విషయాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు.

మారనున్న పరిధి...

- నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న కోకాపేట, గండిపేట, ఖానాపూర్ గ్రామాలు కొత్తగా వచ్చే కోకాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోకి తేనున్నట్టు సమాచారం. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న వట్టినాగులపల్లి, నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న పుప్పాలగూడ ఐటీ జోన్ ప్రాంతంతో కలిపి గౌలిదొడ్డి, సైబరాబాద్ ఐటీ జోన్ పోలీస్‌స్టేషన్ పేరుతో కొత్త స్టేషన్ ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం అవుతున్నట్టు తెలిసింది. ఇక నార్సింగి, రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఉన్న కిస్మత్‌పూర్, బండ్లగూడ, హిమాయత్‌సాగర్‌లతో బండ్లగూడ కేంద్రంగా మరో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు కానుంది.
- అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న సులేమాన్‌నగర్, శాస్త్రీపురం డివిజన్‌లను కలిపి కొత్త పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు పోలీసు ఉన్నతాధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు తెలిసింది. త్వరలోనే కొత్తగా పోలీస్ సిబ్బంది నియామకం చేసేందుకు ప్రభుత్వం సమాయత్తం అవుతుందని, అందుకు త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉన్నట్టు తెలిసింది.



CELEBRATING
26
YEARS OF VIJETHA
ANNIVERSARY CELEBRATIONS
విజేత
Fresh Healthy Living
CABBAGE PER KG Vijetha Price ₹9
TOMATO LOCAL PER KG Vijetha Price ₹15
CAULIFLOWER PER PC Vijetha Price ₹16
KHEERA PER KG Vijetha Price ₹19
CARROT PER KG Vijetha Price ₹24
BEET ROOT PER KG Vijetha Price ₹25
POTATO PER KG Vijetha Price ₹26
ONION RED PER KG Vijetha Price ₹34
GINGER PER KG Vijetha Price ₹49
KIRAN MELON PER KG Vijetha Price ₹16
KHARBUJA (MUSK MELON) PER KG Vijetha Price ₹35
MOSAMBI PER KG Vijetha Price ₹54
GRAPES GREEN SEEDLESS PUNET PER PUNET Vijetha Price ₹59
ORANGE NAGPUR PER KG Vijetha Price ₹79
SUGAR PREMIUM 1 KG PACK Vijetha Price ₹49
TOORDAL PREMIUM 1 KG PACK Vijetha Price ₹149
URAD ROUND PREMIUM 1 KG PACK Vijetha Price ₹149
GROUNDNUT PREMIUM 1 KG PACK Vijetha Price ₹168
BASMATHI RICE 1 KG PACK Vijetha Price ₹99
AADHAAR SUNFLOWE OIL 1LTR POUCH MRP ₹ 188 Vijetha Price ₹139 ONLY
RAAGA SUNFLOWER OIL 1LT POUCH MRP ₹ 165 Vijetha Price ₹139 ONLY
SAFFOLA OIL GOLD 5LT GET 5KG AASHIRVAAD POPULAR ATTA WORTH ₹355/- MRP ₹ 1182 Vijetha Price FREE
GOLD DROP SUNFLOWER OIL 1 Ltr POUCH MRP ₹ 165 Vijetha Price ₹147 ONLY
SAFFOLA OIL ACTIVE 1LT MRP ₹ 197 Vijetha Price ₹138 ONLY
ORIGINAL KIMIA DATES 400G BOX MRP ₹ 310 Vijetha Offer BUY 1 GET 1 FREE
COCOJAL TENDER COCONUT WATER 200ML MRP ₹ 55 Vijetha Offer BUY 1 GET 1 FREE
BNATURAL JUICE 1LT MRP ₹ 140 Vijetha Offer BUY 1 GET 1 FREE
COCO ROYAL BASIL SEED 290ML (ENTIRE RANGE) MRP ₹ 99 Vijetha Offer BUY 1 GET 1 FREE
MAAZA MANGO PET 1.75LT MRP ₹ 105 Vijetha Offer ₹30 OFF ON MRP
MINUTE MAID PET PULPY ORANGE 1LT MRP ₹ 90 Vijetha Offer ₹15 OFF ON MRP
COKE ZERO SUGAR PET 750ML MRP ₹ 45 Vijetha Offer BUY 1 GET 1 FREE
SUNFEAST MOMS MAGIC CASHEW&ALMOND COOKIES 94.5G MRP ₹ 35 Vijetha Offer BUY 1 GET 1 FREE
SUNFEAST YIPPEE NOODLES MAGIC MASALA 280G MRP ₹ 56 Vijetha Offer ₹20 OFF ON MRP
TAJ MAHAL TEA LEAF 500G MRP ₹ 470 Vijetha Offer ₹75 OFF ON MRP
PARACHUTE ADVANCED GOLD COCONUT HAIR OIL 300ML MRP ₹ 400 Vijetha Offer BUY 1 GET 1 FREE
PARACHUTE COCONUT OIL 600ML MRP ₹ 305 Vijetha Offer ₹75 OFF ON MRP
SURF EXCEL MATIC LIQUID FRONT LOAD4LTR MRP ₹ 885 Vijetha Offer ₹265 OFF ON MRP
SURF EXCEL SOAP200G*4 BAR 800G SET MRP ₹ 125 Vijetha Offer ₹20 OFF ON MRP
VIM ANTI SMELL BAR 5X200G MRP ₹ 130 Vijetha Offer ₹40 OFF ON MRP
PONDS TALC MAGIC / DREAM FLOWER 400G / SANDAL 300G MRP ₹ 300-459 Vijetha Offer BUY 1 GET 1 FREE
VIM DROP LIQUID LEMON 2LT POUCH MRP ₹ 405 Vijetha Offer ₹70 OFF ON MRP
MANGALDEEP AGARBATHI SANDLE 160 STICKS MRP ₹ 120 Vijetha Offer BUY 1 GET 1 FREE
OFFERS VALID FROM 7th TO 9th MARCH 2025 ONLY. VISIT OUR STORE FOR MANY MORE OFFERS
VIJETHA Fresh Healthy Living
Vijetha Supermarkets Pvt. Ltd.
Telangana • Andhra Pradesh
Address: HO. 5-4/6, Balaji Towers, Chandanagar, Hyderabad - 500050
vijethasupermarkets
VijethaSuperMarketsPvtLtd
SINCE 1999